ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మాక్ పోల్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర - రేణిగుంట: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మాక్ పోలింగ్ ప్రక్రియ పారదర్శక ఓటింగ్ ప్రక్రియ కొరకే అని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం రేణిగుంట విమానాశ్రయ సమీపంలో గల సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవిఎం గోడౌన్‌లో ఈవిఎంల మాక్ పోల్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతిని ధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎల్సి ప్రక్రియ నిన్న టితో ముగిసిందన్నారు. నేడు మాక్ పోల్ ప్రక్రియలో ఒక శాతం ఈవిఎంల పనితీరు పరిశీ లన ఉంటుందని, ఇందులో పోల్ చేసిన ఓట్లు సరిగా నమోదు అవుతున్నాయా లేదా అని తదితర వివరాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు యధావిధిగా 24-7 పకడ్బందీగా ఉండాలని, ఈవిఎం మాక్ పోల్ ప్రక్రియ జరిగే గోడౌన్ లోనికి ఎలాంటి సెల్ ఫోన్లు, కెమెరా లు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈవిఎం ల నోడల్ అధికారి కోదండ రామిరెడ్డి, టిడిపి ప్రతినిధి మనోహరాచారి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. వెంకట రమణ, డి.టి లు రూప్ చంద్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని ఆధారలతో నిరూపిస్తా

- చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో 35వేల దొంగ ఓట్లను తాము గుర్తించామని దీనికి సంబంధించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యమని ఆ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన తనయుడు మోహిత్ రెడ్డిని గెలిపించుకోవడానికి దొంగ ఓట్లు తయారు చేస్తున్నారని అయన ఆరోపించారు.పోలింగ్ స్టేషన్ అధికారులతో కలిసి తాము గడపగడపకు వెళ్లి పరిశీలించగా మృతి చెందిన 5వేల మంది ఓటర్లను తొలగించకపోగా అదనంగా అడ్రస్ ట్రేస్ చేయలేని 20వేల వరకు దొంగ ఓట్లను కలిపారని అని తెలిపారు. రాష్ట్రం లోనే అత్యధిక దొంగ ఓట్లు కలిగిన నియోజకవర్గం చంద్రగిరే అన్నారు. గతంలో 388 బూతులు ఉండగా అదనంగా దొంగ ఓట్ల చేర్పుల కోసం ఏడు బూతులు పెంచారన్నారు. చంద్రగిరి టౌన్ , తిరుపతి రూరల్ ప్రాంతాల పల్లెలు టిడిపి ఓటర్లు ఉన్న పల్లెలో వైసిపి దొంగ ఓట్లను కలిపి దీనికి సంబంధించిన జాబితాపై బిఎల్‌వోలు సంతకాలు చేశారన్నారు. నేడు వాటిని తొలగించమని ఏవిఆర్‌ఓలను కోరితే వాళ్లు దాన్ని ఓటర్ లిస్టులో కంటిన్యూ చేస్తున్నారని దుయ్యబ ట్టారు.ఏది ఏమైనా చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు 35 వేల దొంగ ఓట్లు చేశారు. గత ఆర్డిఓ దివ్య సముఖము దృష్టికి తీసుకెళ్లిన చంద్రగిరి ఎమ్మెల్యే కి భయపడి ఈ దొంగ ఓట్లను తొలగించ లేదన్నారు జీరో డోర్ నెంబర్లతో ఫేక్ ఓట్లను సృష్టించారని సంబంధిత ఓటర్ల జాబితా లిస్టుల జిరాక్సు లను హాజరైన విలేకరులకు అందజేశారు. ఓట్ల తప్పుడు లెక్క లు అందులో స్పష్టంగా ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ తుడా సంస్థ అధికారులు టీం గా ఏర్పడి తుడా ధనాన్ని నియోజకవర్గం లో బెంచీలు ఏర్పాటు చేసి వృధా చేశారని అలాగే దొంగ ఓట్లను కలిపిన అధికారులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ స్కాంలను బయట పెట్టడానికి తాము వెనకాడమని చివరికి జైలుకెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో చివరికి ఓటర్లు వారి ఓట్లతో అవినీతి వైసిపి పాలకులకు బుద్ధి చెబుతారని , ప్రజా తీర్పు ఇస్తారని భవిష్యత్తులో టిడిపి గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు.

విజ్ఞాన విహంగం కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర - చంద్రగిరి: విజ్ఞాన విహంగం కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో కూడిన బోధనా పరికరాలను ఉపయోగించి గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం భౌతిక శాస్త్ర ప్రయోగాలలో పాఠశాల ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్‌లుగా అభివృద్ధి చేస్తారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతిలోని శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ స్పాన్సర్ చేసింది. ఈ కార్యక్రమం 09 నుండి 12 నవంబర్ 2023 వరకు నిర్వహించబడుతుందని రిజిస్ట్రార్ డాక్టర్ కె.సారథి తెలిపారు. 9 నవంబర్ 2023న, విజ్ఞాన విహంగం కార్యక్రమం సంబంధిత ఉన్నతాధికారులతో ప్రారంభోత్సవ కార్యక్రమంతో ప్రారంభమైంది.రిజిస్ట్రార్ డాక్టర్ కె.సారథి, డిఎఫ్ఓ రవిశేఖర్, డీన్స్‌డిఆర్ బిఎమ్ సతీష్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ గిరీష్, డాక్టర్ ఈశ్వర్, ప్రాజెక్టు కో-ఆర్డినేట్ డాక్టర్ వైబి కిషోర్ కుమార్ మరియు ఫిజిక్స్ ఫ్యాకల్టీ బృందం పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన బోధనా పరికరాలతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి, ప్రముఖ రిసోర్స్ పర్సన్లు ప్రొఫెసర్ సి.కె. జయశంకర్ విద్యార్థులకు బోధించడానికి విలువైన చిట్కాలు మరియు షార్ట్ కట్ పద్ధతులను అందించారు. మోహన్ బాబు తక్కువ ఖర్చుతో కూడిన బోధనా పరికరాలను వివరించారు, డాక్టర్ జి. సురేష్ బాబు ఉపాధ్యాయులకు మొబైల్ యాప్‌ల ద్వారా ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. డాక్టర్ ఈశ్వర్ భారతదేశంలో సైన్స్- టెక్నాలజీ వృద్ధి గురించి చర్చించారు. ఉపాధ్యాయులు, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ ల్యాబ్‌లలో శిక్షణతో అనుమతించబడ్డారు. ఈ కార్యక్రమం రోజువారీ జీవితంలో సైన్స్ ఎలా ఉంటుందో ఉపాధ్యాయులకు కూడా అవగాహన కల్పించింది. చివరగా విజ్ఞాన విహంగం కార్యక్రమం ఉపాధ్యాయుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించింది.

విశ్వరూప మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కూడలి నందు గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ సంఖ్యలో ఒక్కటయ్యి, ఈ నెల 11న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో నిర్వహిస్తున్న విశ్వరూప మహాసభ కు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ముందుగా మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం విశ్వరూప మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు మాదిగలందరూ ఒక్కటయ్యి పయనమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రపంచం మొత్తం మన విశ్వరూప మహాసభ కోసం ఎదురు చూస్తోందని, ఈ సభకు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ వచ్చి ఉపన్యాసం చేయనున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సభ మన ఐక్యతకు, మన మాదిగ జాతి అభివృద్ధికి సంబందించిన సభ అని, తప్పకుండా ప్రతి ఒక్కరూ సభకు కుటుంబ సమేతంగా హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, తిరుపతి జిల్లా ఇన్చార్జి వేముడి రాధా కృష్ణ మాదిగ, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇర్ల రాజా మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. గాదిపాకుల మధు మాదిగ, కుట్టు మూల చంద్ర, శ్రీకాళహస్తి యువసేన అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్ మాదిగ, పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గాది పాకుల యతీష్ మాదిగ, శ్రీకాళహస్తి పట్టణ యువసేన అధ్యక్షులు వెంకట ముని మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏటీఎం మాదిగ, బాలరాజు మాదిగ, శ్రీను మాదిగ, బాలాజీ మాదిగ, తేజ మాదిగ, ఉదయమాదిగ, ముఠా మాదిగ, కార్తీక్ మాదిగ, అచ్చు మాదిగ, బలరాం మాదిగ, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

న్యాయం ప్రతి ఒక్కరికి సమానం

అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీనివాసులు నాయక్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : న్యాయం ప్రతి ఒక్కరికి సమానమని, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీనివాసులు నాయక్ తెలిపారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్నంలోని సబ్ జైలు ను శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాసులు నాయక్ సందర్శించి, చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు సబ్ జైలును పరిశీలించి, ప్రతి ఖైదీ తో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సమాజంలోని బలహీన వర్గాల ఉచిత న్యాయ సేవలను అందించడానికి చట్టాలు న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించేందుకు, వివాదాలు సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ లను నిర్వహించడానికి 1987లో లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ ను తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇది 1996 నవంబర్ 9వ తేదీ నామంలోకి వచ్చింది అప్పటినుంచి ఇదే రోజు ప్రతి ఏటా జాతీయ న్యాయ సేవ దినోత్సవం జరుపుకుంటారని చెప్పారు. పేద ఖైదీలకు లాయర్లు పెట్టుకోలేని వారికి లీగల్ ఎయిట్ కౌన్సిల్ ద్వారా ఉచితంగా న్యాయం అందిస్తామని తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య అయినా ఒక అర్జీ రూపంలో ఇచ్చిన పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సబ్ జైల్ సూపరింటెండెంట్, కోర్టు సిబ్బంది, పార లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

టీటీడీ ఈవోకు దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు గురువారం సాయంత్రం తిరుమలలోని బంగళాలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పెయింటింగ్స్‌ను, మట్టి బొమ్మలను ఈవోకు బహుమతిగా అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈవోతో మాట్లాడుతూ పాఠశాలను సింఘానియా గ్రూపు దత్తత తీసుకుని విద్యాపరంగా, మౌలిక సౌకర్యాలపరంగా చక్కగా అభివృద్ధి చేసిందని అన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకున్న ందుకు ఈవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు, కో-ఆర్డినేటర్ శ్యాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయ గోశాలకు మూడు గోవులు గోదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అనుబంధమైన గోశాలకు తిరుపతి జిల్లా, గూడూరు చెందిన మూడు గోవులను సంధ్య గార్డెన్స్ అధినేత గోదానం చేశారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానముకు అనుబంధమైన గోశాలకు తిరుపతి జిల్లా గూడూరు వాస్తవ్యులు సంధ్య గార్డెన్స్ అధినేత లక్ష్మి పీఎం రావ్ శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో మూడు గోవులను, గోసంరక్షణకు 50,580 రూపాయలను శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ సంధ్య గార్డెన్స్ అధినేత శ్రీ లక్ష్మి పీఎం రావ్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనుబంధమైన గోశాలకు మూడు గోమాతలు, గోవుసంరక్షణ విరాళ అందించడం జరిగిందని చెప్పారు. గోదానం జరగడం చాలా విశేషమని, ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటేనే గోవు దానం జరుగుతుంది తెలియజేశారు. దాత కుటుంబ సభ్యులకి అందరికీ తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఆ కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు దాతలను స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి శేషవస్త్రాలతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో గోశాల అధికారులు సురేష్ రెడ్డి, నరసింహులు, దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2024లో జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం

విశాలాంధ్ర-కోట: రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందజేస్తూ వారి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో గెలిపించి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్సీ మేరీగ మురళి పేర్కొన్నారు.కోట మండల విద్యానగర్ లో నిర్వహించిన ఆంధ్రకు జగన్ ఎందుకుకావాలి అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మేరిగ మురళి హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి వాలంటరీ వ్యవస్థను స్థాపించి ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మొత్తాన్ని అమలు చేయటం వంటి కార్యక్రమాలు ద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే మరెన్నో సంక్షేమ పథకాలు అందుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఎన్నికలకు ఆరు నెలల ముందు వచ్చి వెళ్లే వాళ్లని నమ్మవద్దని 2024 లో జరగబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం పార్టీ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవారెడ్డి నాగూర్ రెడ్డి,మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి దాసరి కోటయ్య,ఎంపీడీవో భవాని,వివిధశాఖల అధికారులు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, వైకాపా ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. ముఖ్య అతిధిగా విచ్చేసి పూజల్లో అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కార్మికులకు దుస్తులు, సోవులు, ఇతర వస్తువులతో కూడిన బ్యాగులను అందజేసి అభినందనలు తెలిపారు. సర్పంచ్ ముదికుప్పం రూపరామమూర్తి మాట్లాడుతూ కార్మికుల సమిష్టి సహకారంతో పంచాయతీ అపరిశుభ్ర నిర్మూలనలో సర్వెస్ సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ మహేశ్వరయ్య, ఉప సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాధవరెడ్డి, నాయకులు మల్లం చంద్రమౌళి రెడ్డి, కోటి రెడ్డి, జ్యోతి నజరత్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ముఖ్య అతిథిగా తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలు వై ఎస్ ఆర్ సిపి మండల పార్టీ కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా కార్యాలయం చేరుకున్న అయనకు నాయకులు కార్యకర్తలు అభిమానులు కార్యకర్తలు నడుమ టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంచుకుని పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన వేడుకలల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు భవిష్యత్తులో ప్రజల కోసం నిరంతరం మా కుటుంబం అండగా ఉంటామని,మా కుటుంబం పై మీరు చూపుతున్న ఆదర అభిమానాలు ఎప్పటికీ మర్చిపోమని రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అనంతరం నాయకులు అన్నదానం , పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు చేశారు. మండలంలోని పార్టీ నేతలు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, అనంతరం స్థానిక నాయకులు ఎమ్మెల్యే చెవిరెడ్డి నివాసానికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు చిట్టిబాబు నాయుడు,తాతిరెడ్డి వెంకటరెడ్డి, పాలపర్తి బాబు యాదవ్, కొట్టే చంద్రశేఖర్ రెడ్డి,కొట్టే వేణనాథంరెడ్డి పులిచెర్ల పుష్ప కాంత్ రెడ్డి,మునేంద్రబాబు, చంద్రబాబు,నెల్లేపల్లి వెంకటేష్, శాంభయ్య యాదవ్, శేషాద్రి రెడ్డి, భాస్కర్ యాదవ్, గణపతి రెడ్డి, జ్యోతి,వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

---- ప్రజా సంక్షేమానికి దిక్సూచిగా ---- సిఎం జగన్మోహన్ రెడ్డి

- ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి దిక్సూచిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిచినట్లు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమం మండల పరిధిలోని అలిమేలుమంగాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం గాక పరిపాలన దిక్సూచిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిలిచారన్నారు .ఇందులో భాగంగానే గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు.ఈ నేపథ్యంలోనే పౌర సేవలను క్షేత్రస్థాయి లోనే అందించడం ఒక విప్లవత్మక మా ర్పు అన్నారు.అలాగే పేదల ఆర్థిక పరిస్థి తులను మెరుగు పరచాలన్న ఉద్దేశంతో వివిధ సంక్షేమ పథకాల లబ్దిని నేరుగా లబ్దిదారుల ఖాతాకు జమ చేస్తున్న విష యాన్ని ఆయన ప్రస్తా వించారు .ఇందులో దళారుల వ్యవస్థను రూపు మాపి నగదు బదిలీ ద్వారా బటన్ నొక్కి సంక్షేమ సొమ్మును జమ చేస్తున్నామ న్నారు. మరి ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి విధానం అమలు కాలేదని ఆయ న గుర్తు చేశారు.మహిళల రక్షణ కోసం దిశా చట్టాన్ని తీసుకొచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి వారి అభిప్రాయాలను తెలుసుకో వాలని ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశు కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.దీనిపై గ్రామ వాలంటీర్లు,గృహసా రథులు,కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది సమిష్టిగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను తెలియజేయలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే

కోనేటి ఆదిమూలం గ్రామ వాలంటీర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత వాలంటీర్ల దేనన్నారు.ప్రతి గడప తొక్కి వారికి అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతోపాటు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డినే ఆదరించాలని,తదను గుణంగా గ్రామ వాలంటరీ కీలకపాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి,వ్యవసాయ అధికారి మురళి, మండల పరిషత్ ఈఓ అండ్ ఆర్డి మునిరవికుమార్, పంచాయతీ సెక్రెటరీ కుముద, గ్రామ సర్పంచులు సుజాత సుధాకర్ రాజు,రవి రెడ్డి,రూబెన్, గోవింద స్వామి,ఎంపీటీసీ బాలయ్య, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మునివేలు,వ్యవసాయ మండల సలహా సంగం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు ఢిల్లీబాబు యాదవ్,రమణ గురునాథం,వెంకటేశులు,రాబర్ట్, పలువురు గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

శివ కోటేశ్వరరావుకు సీపీఐ నారాయణ నివాళి

విశాలాంధ్ర - తిరుపతి : ఓజిలి మండలం కురగొండ గ్రామంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ బంధువులైన పోపూరి శివ కోటేశ్వరరావు ఇటీవల స్వర్గస్తులైనారు గురువారం ఆయనకు పెద్దకర్మ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ శివ కోటేశ్వరరావు చిత్రపటమునకు పూలమాలవేసి శ్రద్ధాంజలి కట్టించారు ఆయన వెంట పలువురు సిపిఐ నాయకులు బంధుమిత్రులు తదితరులున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి" కార్యక్రమం ప్రారంభించిన మంత్రి సోదరులు వై.రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గం లోని రాష్ట్ర ముఖ్యమంత్రిశ్రీ.వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి వర్యులు ఆర్కే రోజా ఆదేశాలను అనుసరించి మంత్రి సోదరులు వై.రాంప్రసాద్ రెడ్డి నగరి రూరల్ మండలం బుగ్గ అగ్రహారం నందు "అంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలికార్యక్రమాన్ని గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి సోదరులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అంటే.జగన్ ఉంటేనే సంక్షేమ పథకాలు, అభివృ ద్ధిలు రైతులకి, మహిళలకు, పేద ప్రజల అభివృద్ధికి, రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తు, అలాగే గ్రామాలలో పట్టణాలలో అభివృద్ధి జరుగు తాయని చెప్పారు జగనన్న ఉంటేనే పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంటాయని తెలిపారు. జగనన్న ఉంటేనే అన్ని మతాల వారికి సంక్షేమ అభివృద్ధి అందుతాయని జగనన్న ఉంటేనే ఈ రాష్ట్ర అభివృద్ధికూడా జరుగుతా యని తెలియచేశారు ఒక్క బుగ్గ అగ్రహారం సచివాలయ పరిధి నందు సంక్షేమ పథకాల ద్వారా ఈ నాలుగున్నర సంవత్సరాలకి దాదాపుగా 14.00కోట్ల రూపా యలను అందించడం జరిగింది అలాగే అభివృద్ధి పథకాల ద్వారా అక్షరాల ఒక కోటి 84 లక్షల 20వేల రూపాయలను అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఈ రాష్ట్రవ్యాపంగా వివిధ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి డిబిటి- నాన్ డిప్యూటీ ద్వారా అక్షరాల 4,69,459.45 కోట్ల రూపాయలను అందించారు.ఈ కార్యక్రమంలో నగరి రూరల్ మండలం డిస్టిక్ జెసిఎస్ కోఆర్డినేటర్ భరత్ ఎంపీపీ వైస్ ఎంపీపీలు, అర్బికే చైర్మన్, ఎంపీటీసీలు సర్పంచులు కోఆప్షన్ సభ్యులు, జేసిఎస్ కన్వీనర్ పార్టీ కన్వీనర్, బోర్డ్ డైరెక్టర్లు చైర్మన్లు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హెరిటేజ్ ఫుడ్స్‌లో క్వాలిటీ డే వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం కాశి పెంట్ల గ్రామంలో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ లో క్వాలిటీ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ డైరీ జనరల్ మేనేజర్ చంద్ర శేఖర్ రావు, ప్లాంట్ మేనేజర్-రవిశంకర్,రంజిత్, సుబ్రమణ్యం పాల్గొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, క్వాలిటీ డే అనేది ఆహార ఉత్పత్తి కేంద్రంలో ఒక ప్రధానమైన ముఖ్యమైన వేడుకని చెప్పారు. ఆహార ఉత్పత్తిలో క్వాలిటీ ఇవ్వడంవల్ల వచ్చే లాభాలను వివరించారు. క్వాలిటీ ఉంటే ఆహార విలువలు పెరుగుతాయని క్వాలిటీ పద్ధతులను సంక్రమంగా పాటించడం వల్ల కంపెనీ పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయని వివరించారు. ప్రతి ఒక్కరు క్వాలిటీ పద్ధతులను పాటిస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో క్విజ్ , బెస్ట్ స్లోగన్ ,బెస్ట్ ఐడియా ఫర్ క్వాలిటీ పోటీలను నిర్వహించి గెలిచిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ సంస్థ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

దొంగ ఓట్లను తొలగించాలి

విశాలాంధ్ర - చిన్నగొట్టిగల్లు : విశాలాంధ్ర: చిన్న గొట్టిగల్లు మండల పరిధిలోని దొంగ ఓట్లను తొలగించాలని టిడిపి ,జనసేన నాయకులు, తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి, మరియు మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు మోహన్‌రెడ్డి, మాట్లాడుతూ చనిపోయిన వారు వేరే గ్రామాలకు వెళ్లిపోయిన వారి తొలగించడం లేదన్నారు. తప్పుడు ఓట్లు మిగిలిపోవడంతో గ్రామాల్లో అనేక తగాదాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

ఓటుకు 10 వేలు ఇచ్చినా వైసీపీకి ఓటు వెయ్యం

జన సేన పార్టీ ఇంఛార్జి వినుత కోటాతో మహిళలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఓటుకు 10 రూపాయలు ఇచ్చి ఓటు వేయమన్నా వైసిపికి ఓటు వేయమని జన సేన పార్టీ ఇంఛార్జి వినుత కోటాతో మహిళలు వైసిపిపై వారికున్న ఆగ్రహంను వ్యక్తం చేశారు. 8 వ రోజు "జనసేన విజయ యాత్ర - ఏపి నీడ్స్ పవన్ కల్యాణ్ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా తొట్టంబేడు మండలం, బసవయ్య పాలెం గ్రామం లో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించాలని కోరుతూ, 4.5 సంవత్సరాలలో వైసీపీ చేస్తున్న అరాచకాలను, పథకాల పేరిట వైసీపీ చేస్తున్న దోపిడీని ప్రజలు వివరించారు. గ్రామంలోని మహిళలు, ప్రజలు కనీసం వీధి రోడ్లు బాగుచెయ్యలేదని, డ్రైనేజ్ కాలువలు అస్సలు లేవని, చిన్నపాటి వర్షానికి వీధుల్లో మోకాలు లోతు నీళ్లు నిలబడ్డాయని తెలిపారు. స్ట్రీట్ లైట్లు లేవని అడిగితే ప్రజలనే డబ్బులు పెట్టి వేసుకోమన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన - టీడీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే అధికారంలోకి వచ్చిన 3-6 నెలల్లో త్రాగు నీరు, డ్రైనేజ్ కాలువలు, రోడ్ల సమస్యలు తప్పక పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మం డల అధ్యక్షులు కొప్పల గోపి, ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, నాయకులు పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి, చంద్ర శేఖర్, వీర మహిళలు లక్ష్మి, శారద, బతె మ్మ, పుష్ప, గురవయ్య, రాజేష్, రామ్, ఉదయ్, జనసైనికులు చిన్న మునయ్య, మోహన్, శబరి, రాజేష్, మదు, శీను, గోపి, హేమంత్, భాను, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ప్రమాదరహిత సౌకర్యాలు అందించండి

- తిరుమల డిపో సందర్శనలో ఆర్టీసీ కడప ఈడి పిలుపు

విశాలాంధ్ర - తిరుమల : ప్రయాణికులకు ప్రమాదాలు లేని మెరుగైన సౌకర్యాలు అందించాలని ఏపీఎస్ ఆర్టీసీ కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం తిరుమల డిపో ను సందర్శించిన ఆయన డిపోలో జరిగిన గేట్ మీటింగ్ లో పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులందరినీ అభినందించారు. అలాగే ఉద్యోగుల తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని చెప్పడం జరిగింది . ప్రయాణికులకు మెరుగైన సేవలను అందిచి డిపో ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్గో సేవలలో డోర్ డెలివరీలో తీసుకోవలసిన మెలకువలను వివరించారు. జీరో ప్రమాదాలను నెలకొల్పి సంస్థకు మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేశారు.ఈ సమావేశంలో ఆర్టీసీ డిపిటిఓ చెంగల్ రెడ్డి, డిప్యూటీ సిటిఎం భాస్కర్ రెడ్డి, డిప్యూటీ సీఎంఈ నరసింహులు, తిరుమల డిపో మేనేజర్ విశ్వనాథం, ఇతర ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

చేనేత కార్మికుల సదస్సు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - చిల్లకూరు : తిరుపతి జిల్లా చేనేత కార్మికుల సదస్సు ఈ నెల 26వ తేదీ, ఆదివారం రోజు న సూళ్లూరుపేటలో జరుగుతుందని జిల్లా చేనేత నాయకులు, మాజీ నెల్లూరు జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సిపిఐ కంట్రోల్ కమీషన్ సభ్యులు, సీనియర్ కామ్రేడ్ మోదుగుల పార్థసారథి నెలబల్లి-రెట్టపల్లి గ్రామంలో గురువారం పిలుపు ఇచ్చారు. సదస్సు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొ న్నారు. చేనేత బట్టలపై జిఎస్టీ రద్దు, బట్టలు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయా లని, కార్మికుల కు ఫించన్లు, పక్కా గ్రుహాలు తదితర డిమాండ్ల సాధనకు పోరు బాట పట్టక తప్పదన్నారు. తిరుపతి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్, సిపిఐ నాయకులు సీతా భాస్కర్, మండల కార్యదర్శి గుండాల రమేష్ బాబు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు రాజనేని పౌష్టికాహారం



విశాలాంధ్ర - చిల్లకూరు : చింతవరం ఆరోగ్య కేంద్ర పరిదిలోని గర్భవతి మహిళలకు రాజనేని ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులునాయుడు తమ స్వంత నిధులతో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైద్యులు పాల్ జాన్సన్, పావని ట్రస్టు సభ్యులు బాబు, చంద్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒపి జిందాల్ మెమోరియల్ కబడ్డీ పోటీలకు ఆహ్వానం

విశాలాంధ్ర - చిల్లకూరు : నవంబర్ 25 మరియు 26 తేదీలలో తమ్మినపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారిత సంస్థ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని, చిల్లకూరు, కోట మరియు వాకాడు మండలాలకు చెందిన ఆసక్తికలిగిన కబడ్డీ జట్లు టోర్నమెంటులో పాల్గొనడానికి జిందాల్ కంపెనీ తరపున నిర్వాహకులు ఆహ్వానం పలికారు. జట్ల నమోదుకు తుది గడువు ఈ నెల 17 వ తేదీ అని నిర్వ హకులు తెలిపారు.సంప్రదించాల్సిన ఫోనునంబర్లు 87126 95196 మరియు 87126 95183 లని పేర్కొన్నారు

ఏపీకి జగన్ ఎందుకు కావాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం మండలం డిఎం పురం సచివాలయ పరిధిలో ఆంధ్ర కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం ఈరోజు గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జగనన్న ప్రభుత్వం అందించిన పథకాలపై ఈవోపీ ఆర్టి లక్ష్మీపతి వివరించారు. పార్టీ అధ్యక్షుడు, నాయకులు సమ క్షంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం 10 గృహాలను సందర్శించి గత ప్రభుత్వంలో చంద్ర బాబు చేసిన మోసపూరిత హామీలను, అలాగే మన జగనన్న ప్రభుత్వంలో చేసిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రాజు, సర్పంచులు తులసి కృష్ణ యాదవ్, ధనం జయవర్మ, పెరియా, స్వామి రెడ్డి పురంధర్, వెంకటరత్నం, పద్మనాభ శెట్టి, నాగరాజు తదితరులు

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ప్రజలందరికీ సులభతరసమాన న్యాయ సేవలు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రజలందరికీ సమానమైన, సులభతరమైన న్యాయ సేవలను అందించడం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కరుణ కుమార్ చెప్పారు. న్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకొని గురువారం నగరపాలక కార్యాలయంలో న్యాయ సేవలు, సదస్సుల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ఎ ప్రకారం ప్రజలందరికీ సమాన న్యాయం, ఉచిత న్యాయ సహాయం అందించాలని లక్ష్యంతో న్యాయ సేవాధికార సంస్థ చట్టం రూపొందించడం జరిగిందన్నారు. 1995 నవంబర్ 9న ఈ చట్టం అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఏటా ఇదే రోజున న్యాయ సేవా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థతో కలసి ఇదివరకే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, నగర కమిషనర్ అరుణ నగరాన్ని సుందరంగా మార్చడం కోసం శ్రమిస్తున్నారని అభినందించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం బాధ్యతాయుతమైనదని, అంతే బాధ్యతగా తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, కమిషనర్ అరుణ, సహాయ కమిషనర్ గోపర్థన్, ఏఎస్వో సౌందర్ రాజన్, సీఎంఎం గోపి, బిఎల్వోలు పాల్గొన్నారు.

వాడ వాడల మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: చిత్తూరు జిల్లాలో అందరికీ సుపరిచితుడు సౌమ్యుడు పేదల కష్టాలను గుర్తించే నేత ఎందరో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన జననేత ఎస్సీ ఎస్టీల ఆత్మబంధువు జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జన్మదినం గురువారం రోజు కావడంతో పట్టణంలోని దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట భారి కేకును ఏర్పాటు చేసి వెంకట్ రెడ్డి యాదవ్ చేతుల మీదుగా కట్ చేసి దళిత సంఘాల సభ్యులు ఒకరికొకరు పంచుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది అలాగే గోకుల్ సర్కిల్ సందు వైస్ ఎంపీపీ కొమ్మారి రమణ ఆయస అభిమానుల ఆధ్వర్యంలో భారీ కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకోవడం జరిగింది అదే రీతిలో భారీ స్థాయిలో భాన సంచులు పేల్చి వారి నాయకుడు పై ప్రత్యేక అభిమానం చాటుకోవడం జరిగింది. అదే రీతిలో పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మూడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ అభిమానులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు నేనున్నా నంటూ భరోసా ఇచ్చే నేత వెంకటరెడ్డి యాదవ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆ దేవదేవుని ఆశీస్సులు బోయకొండ అమ్మవారి ఆశీస్సులు నిండుగా ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటు న్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా దళిత సంఘాల నాయకులు వెంకటరెడ్డి యాదవ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

అట్టహాసంగా ప్రారంభమైన ఏపీ కు జగన్ ఎందుకు కావాలి

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. రొంపిచెర్ల మండలంలో ఆంధ్రప్రదేశ్ కు సీఎం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని అన్నారు. సచివాలయు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా నవరత్నాల పథకాలను పేదలందరికీ నేరుగా ఇళ్ల వద్దకు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 100 శాతం అమలు చేసిన సీఎం గా జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. అనంతరం నవరత్నాల పథకాల ద్వారా రొంపిచెర్ల-2 సచివాలయ పరిధిలో లబ్ది పొందిన లబ్ధిదారుల జాబితాను సచివాలయం ఎదుట జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ చేతుల మీదుగా వైఎస్సార్సీపీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్, డీఎల్ డీ ఓ రవి కుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, సర్పంచ్ అన్సర్ బాషా, ఎంపీటీసీ సిరాజున్నిసా, ఈవో నాగరాజ, వైఎస్సార్సీపీ నాయకులు కోటావెంకటరమణ,కరీముల్లా,శ్రీనాధనాయుడు,లక్ష్మయ్య,చిన్ననాగరాజ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ప్రభుత్వసంక్షేమ పథకాలు అందిస్తున్నాం

పెనుగొండ పరిశీలకులు తలుపులపల్లి బాబు రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దని అన్నమయ్య పెనుగొండ పరిశీల కులు తలుపులపల్లె బాబు రెడ్డి తెలిపారు. పూతలపట్టు మండల కేంద్రంలోని సచి వాలయంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేపట్టే పథకాల బోర్డును ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రతి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించి ప్రభుత్వం చేపట్టేకార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. వాలంటీర్లు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పథకాలు గురించి ప్రతి కుటుంబానికి తెలియజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి. జడ్పిటిసి దేవిక. సర్పంచులు మాస్లమ ని. ప్రవీణ్ కుమార్. కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి. సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి. మండల సచి వాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి. వైసిపి సీనియర్ నాయకులు రాజారత్నం రెడ్డి. జగదీశ్వర్ రెడ్డి. ఎంపీడీవో గౌరీ. కో ఆప్షన్ సభ్యులు ఖాదరవల్లి. నాయకులు అన్ని అప్ప.షణ్ము ఖం. నాగరాజు. లోకనాథ్ రెడ్డి. బాబు. పరంధామనాయుడు. వెంకటరమణారెడ్డి. మల్లికార్జున శెట్టి. నందయ్య. నిరంజన్ రెడ్డి. రాజేంద్రయ్య. సీతారామయ్య. సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

భక్తులను ఆకట్టుకున్న హరికథ

విశాలాంధ - ఐరాల : పూతలపట్టు మండలంతిమ్మిరెడ్డి పల్లెలో వివో లీడర్ భువనేశ్వరి సంస్కరణ సభ బుధవారం రాత్రి నిర్వహించారు. ఐరాల మండలం శ్రీదేవి సాంస్కృతిక కళాబృందం అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో తిరుపతి మన సంస్కృతి కళా సంస్థ గాన లహరి వారుభక్తి పాటలు. జానపద గేయాలతో అలరించారు. తిరుపతి వాస్తవ్యులు టీవీ ఆర్టిస్ట్ జోష్ణ హరికథ భాగవతారిని నర్తనశాల ఘట్టాన్ని ప్రజలకు హరికథ రూపంలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాబృం దాన్ని.హరికథ భాగవతారిని జోష్నాను పూతలపట్టు జడ్పిటిసి దేవిక గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిథమ్ ప్యాడ్ ఆర్టిస్ట్ జ్ఞానేశ్వర్ రెడ్డి. కీబోర్డ్ ప్రభాకర్ రెడ్డి. కళాకారులుసహదేవనాయుడు.రెడ్డప్ప. వెంకటశేషయ్య.నరసింహులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

-ఒక్క గ్రామాభివృద్ధికి రూ.32 కోట్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రాభివృద్ధి ఒక్క జగనన్నతోనే సాధ్యమని మండల పార్టీ కన్వీనర్ శేఖర్జు అన్నారు. గురువారం మండల పరిధిలోని సురేంద్రనగరంలో సర్పంచ్లు పెరిస్వామిరెడ్డి, తులసి, జేసీఎస్ కన్వీనర్ పురంధర్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాభివృద్ధి చేసిన జగనన్నకు మరో సారి పట్టం కట్టాలని కోరారు. ప్రతి ఇంటికీ లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు లబ్ధి చేకూర్చిన జగనన్నకు ప్రతి ఒక్కరూ రుణమడి ఉండాలని తెలిపారు. అనంతరం జేసీఎస్ మండల కన్వీనర్ పురంధర్ ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించి గడప గడపకు వెళ్లి సంక్షేమ సారథి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. అలాగే సురేంద్రనగరం గ్రామంలో సంక్షేమ పథకాల ద్వార పొందిన లబ్ధిని డిస్సేల బోర్డును ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ క్రిష్ణయాదవ్, పద్మనాభశెట్టి, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీటీసీ ధనశేర్‌యాదవ్,వెంకటరత్నం,చందురాజు,పురుషోత్తంరాజు,పెరుమాన్రెడ్డి,పలువురుపాల్గొన్నారు.

ఘనంగా వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో ఆయుధపూజ

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో గురువారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు.ముందుగా వేద మంత్రోచ్చారణ మధ్య శ్రీ పద్మావతి, శ్రీ వేంకటేశ్వరుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం ప్రసాదాలు పంపి ణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డెప్యూటీ ఈవో రాజేంద్ర, కల్యాణకట్ట డెప్యూటీ ఈవో సెల్వం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, విజివో నందకిషోర్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఏఈవోశ్రీనివాస్,ఇతరకార్యాలయసిబ్బంది, క్యాటరింగ్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

--- గ్రీన్ అంబాసిడర్లుకు ---

జీతాలు చెల్లించాలి

--- ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్ .నాగరాజు ---

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో స్వచ్ఛభారతల పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు సుమారు 25 నెలల నుంచి 30 నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నాయి. జీతాలు చెల్లించాలని కొంత కాలంగా కార్మిక వర్గం పోరాటం చేస్తున్నప్పటికీ జిల్లా అధికారులు మొదలుకొని స్థానిక ఎంపీడీవోల వరకు అధికారులు దృష్టికి తీసుకువచ్చిన జీతాలు మాత్రం ఇంతవరకు చెల్లించలేదని.15 ఫైనాన్సులో కమిషనర్ లెటర్ ఇచ్చినప్పటికీ జిల్లా మండల సాయ అధికారులకు సర్కులర్ పంపించిన జీతాలు చెల్లించడానికి ఈ అధికారులకు మనసు రావడం లేదు. స్పందన కార్యక్రమంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కనీసం ఆ సమస్య పైన అధికారులు స్పందించలేదని జిల్లా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద అందర్నీ ఆదుకుంటామని ప్రకటన చేస్తున్నప్పటికీ గ్రీన్ అంబాసిడర్‌గా పనిచేయు ఎస్సీ ఎస్టీ కార్మికులను జీతాలు ఇప్పించడం వల్ల మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నదని అందువల్లనే జిల్లాలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ పండగ పూట కూడా పస్తులతో కుటుంబాలని ఉంచాలనా అని అధికారి యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. జీతాలు చెల్లించని ఎడల ఈనెల 21 22 రెండు రోజులపాటు 36 గంటలు డిపిఓ కార్యాలయం దగ్గర నిరసన దీక్ష చేపడుతామని హెచ్చరిం చారు. అనంతరం డిపిఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ మురళికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, గ్రీన్ అంబాసిడర్ వర్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.గోవిందస్వామి, జిల్లా అధ్యక్షులు విజయ కుమార్ కార్మికుల పాల్గొన్నారు

జంబుగుడ్లపల్లిలో మాజీ మంత్రికి ఘనంగా స్వాగతం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని రామాపురం, జంబుగుండ్లపల్లి, కవ్వం పల్లి, దాసార్ల పల్లి ,కామి నాయనిపల్లి, కొతిండ్లు, గంగినాయన పల్లి గ్రామాలలో మాజీ మంత్రి ఎన్. అమర నాథ్ రెడ్డి ఇంటింటికి తెలుగు దేశం, బాబు షూరిటీ.. భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించి ఆయన ప్రసం గించారు. అదేవిధంగా జంబుగుండ్లపల్లి వైస్ సర్పంచ్ కోదండరెడ్డి ఆధ్వర్యంలో కంభంపల్లి పల్లి పంచా యతీ లో కార్యక్రమం చాలా చురుగ్గా సాగింది. ఈ కార్య క్రమంలో మం డల పార్టీ అధ్యక్షులు కిషో ర్ గౌడు, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మ ణ్యం శెట్టి, పలమనేరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివకు మారి, జే.మణి, డి. సుబ్రహ్మణ్యం, కోద ండ, సుబ్రమణి, మరియు జనసేన నాయకులు పసుపులేటిదిలీప్‌తోపాటుటీడీపీ,జనసేననాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరులో 300 సెల్ ఫోన్ రికవరీ

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన 300 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఏఎస్పి సుధాకర్ తెలిపారు. గురువారం చిత్తూర్ పోలీస్ గెస్ట్ హౌస్ లో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పలు సెల్ ఫోన్లు చోరీ గురైనట్లు ఫిర్యాదులు అందాయని చెప్పారు. చోరీ గురైన సెల్ఫోన్లను గుర్తించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన సాంకేతి పరిజ్ఞానానికి చెందిన చాట్ బాట్ ద్వారా ఈ రికవరీ చేసినట్లు వివరించారు. సిఐ భాస్కర ఆధ్వర్యంలో వచ్చిన ఫిర్యాదులు అనుగుణంగా వీటిని రికవరీ చేసినట్లు వివరించారు. ఈ ఫోన్లను బాధితులకు అందజేస్తున్నట్లు చెప్పారు.

ప్రారంభమైన నా నమ్మకం నువ్వే జగనన్న



విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని స్థానిక సచివాలయం నందు గురువారం మధ్యాహ్నం మా నమ్మకం నువ్వే జగనన్న ప్రోగ్రామ్ వైఎస్సార పార్టీమండల అధ్యక్షుడు అంజి బాబు అధ్వర్యంలో ప్రారంభించారు వైయస్సార్ జెండాను సంత గేటు ముందు ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి మన పెద్దదైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మన మండలానికి ఏ కాకుండా నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనుల్లోనూ అభివృద్ధి పథకాల్లోనూ మొదటి స్థానంలో ఉన్నామని నవరత్నాలే కాకుండా 28 పథకాల వల్ల ప్రజలకు నేరుగా అకౌంట్లో డబ్బు వేయడం జరిగింది సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు ఆరోగ్య కేంద్రాలు రోడ్లు త్రాగినీరు ప్రతి గ్రామంలో అందరికీ అందేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని గ్రామాల సమస్యలు లేకుండా అందుబాటులో ఉండారు ప్రతి వాలంటీరు గృహసారథులు సచివాలయ సిబ్బంది ప్రతి కుటుం బానికి వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలు ఆ కుటుంబాల్లో ఎంతవరకు లబ్ధి పొందారు అనే విషయాన్ని కుటుంబంలో అందరికీ తెలిసేలా చెప్పడం మన బాధ్యత అని ఆయన తెలిపారు ఈరోజు నుండి ఈనెల 23 వ తారీఖు వరకు జరుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి సచివాలయాలు కన్వీనర్ రూపినమ్మ చౌడేపల్లి సర్పంచ్ వరుణ్ రాష్ట్ర కాపునాడు అధ్యక్షుడు కిషోర్ వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి నరసింహ యాదవ్ చైర్మన్ కళ్యాణ్ భరత్ సింగిల్ విండే అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి బోయకొండ పాలక మండల సభ్యుడు పవన్ కుమార్ యువ నాయకుడు హరీష్ ఎంపీటీసీ శ్రీరాములు స్థానిక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉపాధ్యాయ దంపతులు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని రాస్ వృద్ధాశ్ర మంలో గురువారం ఉపాధ్యాయ దంపతులు వరలక్ష్మి, కోటేశ్వర్ రెడ్డి పెండ్లి రోజు సంద ర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వృద్ధులను తల్లిదం డ్రులతో సమానంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయుడుపీతాంబరరెడ్డి,పర్యవేక్షకులుప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చిత్తూరు : ఈనెల 11న హైదరాబాద్ లో జరిగే విశ్వ రూప మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరా వాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, ఓబులేష్ అన్నారు. ఆయన రొంపి చెర్ల లో గురువారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వరూప మహాసభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారని తెలిపారు.ఎన్నో సంవత్సరాలు గా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మాదిగలకు అనుకూలంగా ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. సికింద్రాబాద్ ప్యారేడ్ గ్రౌండ్లో జరిగే సభకి తరలిరావాలని కోరారు .ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు రఘునాథ్, హరిప్రసాద్,ఎస్వీ రమణ, ఆటో రఘు, లక్ష్మయ్య ,నాగరాజా తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలలో రిమార్కులను యాప్‌లో అప్లోడ్ చేయాలి

విశాలాంధ్ర - చిత్తూరు: గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న మహి ళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీలలో రిమార్కులను యాప్ల లో నమోదు చేయాలని డి.ఎల్, డి .ఓ, రవి కుమార్ అన్నారు. ఆయన గురువారం బండ కింద పల్లి బొమ్మయ్య గారి పల్లి రొంపి చెర్ల -2 గ్రామ సచివాలయాల్లో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా పోలీసులు, అంగన్వాడీ కేంద్రాల తనిఖీల లో ఉండే లోపాలను కచ్చితంగా యాప్ లో నమోదు చేయాలన్నారు. అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్లు పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్ లు పనిచేస్తున్నాయా లేదా తెలుసుకొని వాటిపై నివేదిక ఇవ్వాలని అన్నారు. మీరు ఇచ్చే రిమా ర్కులను బట్టి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సిబ్బంది ట్రంకు విధులకు హాజరు కావాలన్నారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపితే వారిపై వేటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, కార్యదర్శులు నాగరాజ, హరిబాబు, రవిచంద్రబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణం కోసం విరాళం..

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం సోమల గ్రామంలో వెలసిన శ్రీ స్వయంబేశ్వర్ స్వామి ఆలయం ఆవరణలో బడుగు బలహీన వర్గాల కోసం నిర్మిస్తున్నశ్రీ స్వయం భేశ్వర్ కల్యాణ మండపం నిర్మాణం కోసం సోమల గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు రాగ్గారి గోపాలయ్య ధర్మపత్ని దివంగత రాగ్గారి సుగుణమ్మ జ్ఞాపకార్థం తమ వంతు సహాయం గా నగదు రూ.40500/.లు ను ఆలయ ధర్మకర్త .బి.వి.సోమశేఖర్ కు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఈనాడు.రామచంద్ర ,డ్రైవర్ శంకర ,తమ్మిశెట్టి సోమశేఖర్ ,లింగన్న, శంకరతదితరులు పాల్గొన్నారు.

వై ఏ పి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని పెద్దపంజాణి సచివా లయ పరిధిలో ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ నాయ కులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే వెంకటే గౌడ్ గురువారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం రెడ్డప్ప జడ్పిటిసి సుష్మా బాగా రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి తమ్మి రెడ్డి శంకరప్ప ప్రసాద్ రెడ్డి సతీష్ రెడ్డి సురేష్ హరినాథ్ జాఫర్ రమేష్ బాబు మోహన్ రెడ్డి ఓబుల్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

విశాలాంధ్ర -చిత్తూరు: నగరంలోని ఎస్టేట్ సమీపంలో నివసిస్తున్న ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైనట్లు చిత్తూరు వన్ టౌన్ పోలీసు తెలిపారు. నగరం లోని ఎస్టేట్ రఘురాం నగర్ కాలనీకి చెందిన రుద్రమ రాజ్ కుమార్తె స్థానిక ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతుంది. బుధవారం తన పుట్టినరోజుని ఇంటికి ఆలస్యంగా వస్తానని చెప్పి కాలేజీకి వెళ్లిన తన కుమార్తె ఇంటికి రాలేదని పరిసరాలతో పాటు బంధువుల ఇళ్లల్లో గాలించినా కూడా జాడ లేకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వి.కోట వైసీపీ పార్టీలో బయటపడ్డ విభేదాలు

విశాలాంధ్ర. వి. కోట : పలమనేరు నియోజకవర్గం లో నియోజకవర్గ కేంద్రం తర్వాత అంతటి ప్రాముఖ్యత గల మండలం వి. కోట. తెలుగుదేశం పార్టీ కి కంచుకోటగా ఉన్న ఈ మండలం ప్రతి శాసనసభ ఎన్నికల్లో ఓటర్లను శాసించే మండలం వి. కోట పలమనేరు నియోజకవర్గం రెండు పర్యాయాలు 2014 అలాగే 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గెలిచింది. అయితే 2014 లో తెలుగుదేశం పార్టీ నుండి వలస వచ్చిన మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి వైకాపా నుండి గెలిచి పార్టీ ఫిరాయించి మళ్ళీ సొంతపార్టీలోకి వెళ్లి మంత్రి కూడా అయ్యారు. ఆ ఎన్నికల్లో సైతం వి. కోట మండలం వైకాపా కు బాగా కలసి వచ్చింది. 2019 లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే వెంకటే గౌడ భారీ మెజారిటీ తో గెలిచి చరిత్ర సృష్టించారు. ఆయన గెలుపు కోసం వి. కోట మండలం నుండి అనేక మంది కృషి ప్రశంసనీయం కాగా వి. కోట మండలంలో వైకాపా పరిస్థితి నాలుగు ముక్కలాటలా మారింది. ఇక్కడ ఎమ్మెల్యే కు చెందిన సామా జిక వర్గంలో నాయకుల సంఖ్య పెరగడంతో ఆ వర్గం వారే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ ఇతర ముఖ్య నాయకులను ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ఓ మండల స్థాయి నాయకుడి మండలం లో పద్దెనిమిది పంచాయతీలు ఉండగా పదిహేడు పంచాయతీ లకే పరిమితంచేశారు. మండల కన్వీనరే కొన్ని కార్యక్రమాలలో కనబడటం లేదు. వీ.కోట మండలంలో ఒక బిసి ఎంపీపీగా యువరాజ్ ఎన్నికయ్యారు, కానీ అదే పార్టీలోని కొందరు పెద్దలకు ఆయనంటే నచ్చడం లేదని వారు పెట్టే మీటింగ్లలో ప్రోటోకాల్ పాటించకుండా ఆయనను పక్కన పెడుతున్నారని బాహాటంగానే చర్చలు వినిపిస్తున్నాయి, దీనికి ఉదాహరణ గా గురువారం మండలంలో జరిగిన జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో... జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మండల సర్పంచ్ తనయుడు నాగరాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బాల గురునాథ్ తదితరులు పాల్గొన్నప్పటికీ ఎంపీపీ యువరాజ్ ఈ కార్యక్రమంలో అధికారికంగా పాల్గొనాల్సి ఉండగా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన బ్యానర్ లో కూడా ఆయన ఫోటో లేకపోవడం మండల స్థాయిలో ఈ విషయం చర్చకు దారి తీస్తోంది, శాసన సభ్యులు కు సొంత మండలం. జెడ్పి ఛైర్మెన్ కు సొంత మండలం అయిన వి. కోట లో జరుగుతున్న ఈ విషయం అందరికీ తెలిసిందే. ఎన్నికలు సమీపించే సమయం లోనూ ముఖ్యనాయకులే సర్దుకు పోకపోతే ఎలా అని ద్వితీయ శ్రేణి నాయకులు ఆందోళన చెందుతున్నారు.

రెవిన్యూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

జిల్లా జడ్జి కరుణకుమార్

విశాలాంధ్ర- వెదురుకుప్పం: రెవిన్యూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి డా ఐ కరుణ కుమార్ చెప్పారు. గురువారం మండలంలోని ఆళ్లమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన న్యాయ సలహా సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆళ్లమడుగు రెవిన్యూ లో అత్యధికమైన వ్యవసాయ భూములు విస్తీర్ణం ఉన్న నేపథ్యంలో సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయని ఫిర్యాదులు అందాయని చెప్పారు. బాధితుల నుంచి వచ్చిన రెవిన్యూ సమస్యలపై స్థానిక డిప్యూటీ తాసిల్దార్ జయంత్ కుమార్ ఇచ్చిన సలహాలు సూచనలు అభినందనీయమని అన్నారు. మారుమూల ప్రాంతమైన ఆలమడుగు గ్రామానికి రావడం ఇక్కడ సమస్యలు వినడం చాలా ఆనందంగా ఉందని అన్నారు .ఇక్కడ ప్రజానీకం ప్రశ్నించే తత్వం తనకు బాగా నచ్చిందన్నారు. వచ్చే జనవరి నెలలో మరోసారి ఆలమడుగు గ్రామాన్ని సందర్శించి వచ్చిన ఫిర్యాదులపై పునః పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జయంత్ కుమార్ విఆర్ఓ సాంబయ్య, ఈవో అండ్ పీ ఆర్ డి పురుషోత్తం, ఎస్సై రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ్

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణ సమీపంలోని టి వడ్డూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం ను పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ రాష్ట్రానికి మరల జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కావాలని ఆయన తెలిపారు. ఎందుకంటే 2019 సంవత్సరం మునుపు అవ్వ తాతలకు పెన్షన్ సక్రమంగా అందేది కాదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ఆయన ముఖ్య లక్షమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, జడ్పిటిసి మల్లికా రంగనాథం, సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనా థరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రాజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ టౌన్ కన్వీనర్ మండి సుధా, ఆది శేఖర్, కౌన్సిలర్ నాగరాజు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలలో టిడిపి జెండా ఆవిష్కరించిన మాజీ మంత్రి



విశాలాంధ్ర - పలమనేరు : నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి మండలం రామాపురం, జంబుగుండ్లపల్లి, కవ్వం పల్లి, దాసార్లపల్లి,కామినా యనిపల్లి, కొత్త ఇండ్లు, గంగినాయన పల్లి గ్రామాలలో మాజీ మంత్రి వర్యులు ఎస్.అమరనాథ్ రెడ్డి ఇంటింటికి తెలుగుదేశం మరియు బాబు షూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురు వారం పర్యటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించి అయన ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, పలమ నేరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివకుమారి, జే.మణి,డి. సుబ్రహ్మణ్యం,కోదండ, సుబ్రమణి, మరియు జనసేన నాయకులు పసుపు లేటి దిలీప్ తో పాటు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుతో పేద జీవితాలలో వెలుగులు

--- ఎంపీపీ. జడ్పిటిసి ---

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని సింగరి గుంట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ రాష్ట్రానికి ఎందుకు కావాలా అనే అంశంపై మం డల ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్ర రెడ్డి యాదవ్ పంచాయతీ పరిధిలో ఉన్న అధికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వాడవాడల ప్రజలకు ఇంటింటా వివరించాలని సూచించడం జరిగింది సంక్షేమ పథకాలు అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని తెలియజేయాలని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి చేయడం జరిగిందని ఈ విషయాలన్నీ ప్రజలకు తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల ఎంపీడీవో నారాయణ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి నాయకులుప్రభాకర్‌రెడ్డి జయరాం రెడ్డి సర్పంచ్ అంజప్ప పాల్గొన్నారు.

ఉచిత డయాబెటిక్ బిపి నిర్ధారణ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని రోటరీ క్లబ్ పుంగనూరు శాఖ అధ్వర్యంలో ఈనెల 11న బిఎంఎస్‌క్లబ్ నందు జరుగు ఉచిత డయాబెటిక్ బిపి నిర్ధారణ పరీక్షల కరపత్రాలను రోటరీ క్లబ్ వారు గురువారం రోజున ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్ సి ఎస్ రాజారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా డయాబెటిక్ బిపి నిర్ధారణ పరీక్షల హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతున్నది అన్నారు అనేకమంది రోగులు ఈ క్యాంపుకు తరలివచ్చి వైద్య సేవ నిర్వహించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ శరన్ కుమార్ రెడ్డి భాస్కర్ జెట్టి అవుల హరి ప్రసాద్ సుధాకర్ రెడ్డి మునిరాజా సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పలమనేరు : తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదాన సత్రంలో గురువారం అంగ రంగ వైభవంగా ఆయుధ పూజనిర్వహిం చారు.తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రంలో ఆయుధ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలమనేరు మండలం కాపుపల్లి గ్రామానికి చెందిన శ్రీవారి సేవకుడు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అక్కడ అధికారులు ఆయనకు ఘనంగా శాలువా కప్పిసన్మానించారు.

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

విశాలాంధ్ర - పలమనేరు : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా తెలిపారు .గురు వారం స్థానిక ఎస్సీ హాస్టల్ సముదాయంలో భవనం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ 1987ని ఆమోదిం చిన జ్ఞాప కార్థం భారతదేశంలో ఏటా నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటారు. న్యాయ సేవల దినోత్సవం 1995లో అదే తేదీన అధికారికంగా అమ లులోకి వచ్చిన లీగల్ సర్వీసెస్ అథారి టీస్ యాక్ట్ 1987ను ఆమోదిం చడానికి గుర్తుగా ఏటా నవంబర్ 9న, భారతదేశం జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పలమనేరు హాస్టల్లో వార్డెన్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువతరం సేవా సమితికి డాక్టర్ కిషోర్ రత్నం పాఠశాల చేయూత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : డాక్టర్ కిషోర్ రత్నం పాఠశాల వారు యువతరం సేవా సమితికి నిత్యావసర సరుకులను అందించి తమ చేయూతనందించారు. స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలో డాక్టర్ కిషోర్ రత్నం పాఠశాలలో ప్రతి ఏడాది నిర్వహించే "హ్యాండ్స్ టూ హ్యాపీనెస్స్ "కార్యక్రమంలో భాగంగా పట్టణ నిరాశ్రయులు వసతిగృహం యువ తరం సేవా సమితి వారికి నిత్యవసరాలు వస్తువులను అందజే యడం జరిగింది. యువతరం సేవా సమితికి గురువారం పాఠశాల యాజమా న్యం విద్యార్థులతో కలిసి 50వేల రూపాయలు విలువ గల బియ్యం, గోధుమపిండి, పప్పు ధాన్యాలు సబ్బులు మొదలైన నిత్యవసర వస్తువుల ను వితరణగా అందించారు. నిరాశ్రయులకు చేయూతగా విద్యార్థులు తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కిషోర్, వాసంతి కిషోర్, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, మేనేజర్ ఆచారి, యువతరం సేవా సమితి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జల్ దివాళిపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ ఆదేశాల మేరకు పురపాలక సిబ్బంది జల్ దీపావళిపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశముల మేరకు, శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనరు ఎం. రమేష్ బాబు ఆధ్వర్యములో "జల్ దివాళి" కార్యక్రమములో భాగముగా మునిసిపాలిటీ పరిధిలో గల తొట్టంబేడు గల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్(డబ్ల్యుటిపి)ను జాతీయ జీవనోపాదులు మిషన్, అమృత్, మెప్మా శ్రీకాళహస్తి ఎస్‌హెచ్‌జి సంఘ సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ డిప్యూటీ ఇంజనీర్ లలిత, అమృత్ తిరుపతి రీజియన్ కోఆర్డినేటర్ జి.నాగరాజు, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఎస్..ప్రసాద్, కమ్యూనిటీకి కో ఆర్డినేటర్ కె.స్వాతి, ఎం.అమ్మజి,టిఎల్ఎఫ్‌పదాదికారులు,సమాఖ్యసంఘసభ్యులు మెప్మారిసోర్స్‌పర్సన్స్,వాటర్‌పర్క్స్‌సిబ్బంది,అమినిటీస్ సెక్రటేరీలు పాల్గొన్నారు.

మహిళలపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వ్యాఖ్యలు హేయమైన చర్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ శాసనసభలో మహిళలను కించపరుస్తూ అవమానకరమైన రీతిలో మాట్లాడడం హేయమైన చర్య అని తిరుపతి మహిళా మోర్చా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో మహిళలను గౌరవించే సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి అగౌరవంగా మాట్లాడడం భారతీయ జనతా పార్టీ తిరుపతి మహిళా మోర్చా సభ్యులమైన మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పి తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వ్యాఖ్యలను రాష్ట్రవ్యాప్తంగా మహిళా మోర్చా తరపున ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి చాగణం శైలజ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామ్ ఉమా సింగ్, కార్యకర్తలు గీత, దీప పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన తనయుడు తుడ ఛైర్మన్ చంద్రగిరి నియోజకవర్గ వైకాపాఅభ్యర్థిచెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నాయకులు టవర్ క్లాక్ దగ్గర భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్నదాస కార్యక్రమం నిర్వ హించారు. టీడీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పలకలు పంపిణీ చేశారు. పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ రూపారా మూర్తి అధ్వ ర్యంలో విజయదశమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్మికులకు దుస్తులు, నిత్యావసర వస్తువుల ఉచి తంగా పంపిణీ చేశారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎమ్మె ల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సేవలను మోహిత్ రెడ్డి కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషిచేస్తానని మోహిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, అగరాల దేవారెడ్డి, మల్లం చంద్రమౌళి రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి,చేగుగోవర్ధనగుప్తా,చంద్రారెడ్డి,హేమచంద్రారెడ్డిపాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నకే సాధ్యం

ఎంపీపీ పోలం రెడ్డి శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని బంగారంపేట గ్రామ సచివాలయం నందు గురువారం జగన్ మళ్ళీ ఎందుకు కావాలి అన్న కార్యక్రమం మండలం ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఒబ్బు.వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనది.మా నమ్మకం నువ్వే జగనన్న అన్న పేరుతో వివిధ పథకాల ద్వారా ప్రత్యక్ష మరియు పరోక్ష రూపంలో గ్రామానికి చేకూరిన లబ్ధి మరియు అభివృద్ధిని తెలియజేసే చాట్ ను ఆవిష్కరించారు, నాడు నేడు ద్వారా పాఠశాలల్లో, ఆసుపత్రిలో వచ్చిన మార్పులు తెలియజేయాలి, వ్యవసాయంలో ఈ క్రాప్ ద్వారా పొందిన లబ్ధిని తెలి యజేయాలి, జగనన్న 105 సంక్షేమ పథకాలు తీసుకువచ్చారు వాటి ద్వారా ప్రతి పేదవాడికి అందినట్లు జడ్పీటీసీ తెలియజేశారు. పేదవారు అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలు ప్రజలకి అందాలంటే మళ్ళీ జగనన్నే రావాలని జడ్పిటిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నన్ను ప్రిస్కిల్లా, ఎమ్మార్వో ఎస్ రామయ్య, అమర్నాథరెడ్డి , భాస్కర్ రెడ్డి ,సునీల్, ఎంపీడీవో సురేష్ బాబు, వెళ్ళు మోహన్, శ్రీనివాసులు రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ, అన్ని శాఖల అధికారులు , వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు,ఎంపీటీసీలు ,వాలంటీర్లు ,ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర -తిరుపతి: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆల యంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఉదయం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా జరిగింది.హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పొందుతాడని హిందూ ధర్మం చెబుతోంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి అమ్మవార్ల పేర్లతో పిలుస్తున్న శక్తి అమ్మవారికి ప్రతిరూపంగా సింధూరం లేదా కుంకుమకు ప్రాశస్త్యం ఉంది. అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు లాంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం సంప్రదాయం. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, పాంచరాత్ర ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చ కులు బాబుస్వామి, మణికంఠ స్వామి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

---- 7వ అదనపు జిల్లా జడ్జి ----

విశాలాంధ్ర - గూడూరు : ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకునేందుకు ప్రతి ఏడాది నవంబర్ 9న లీగల్ సర్వీస్ డేను నిర్వహిస్తున్నట్లు గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం వెల్లడించారు. గురువారం గూడూరు పట్ట ణంలోని కోర్టుహాల్‌లో లీగల్ సర్వీస్ డే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పమ్మీ పర్వీన్ సుల్తానా బేగం మాట్లా డుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన లీగల్ సర్వీస్ డే నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా ప్రజలందరికీ చట్టాలపై అవగాహన కల్పించడమేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలన్నారు. చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

గూడూరు రైల్వే సమస్యలను పరిష్కరించాలి

ఉన్నతాధికారులకు మయూరి శ్యామ్ యాదవ్ వినతి

విశాలాంధ్ర - గూడూరు : శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ డిఆర్ యు సిసి సభ్యులు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ శ్యామసుందరరావు విజయ వాడ డివిజనల్ రైల్వే మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్ లో 132వ డిఆర్‌యుసిసి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్యామసుందరరావు గూడూరు రైల్వే స్టేషన్ కు అవసరమైన పలు రకాల మౌలిక వసతులపై మాట్లాడారు. గూడూరు రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలు ఆపాలని కోరారు. గూడూరు నుండి అనేక పారిశ్రామిక, ఆధ్యాత్మిక కేంద్రాలకు వెళ్లేందుకు జంక్షన్ కావడంతో ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు అనేకమంది గూడూరు రైల్వే జంక్షన్ లోనే ఆగి ఇక్కడ నుంచి వారి గమ్య స్థలాలకి వెళుతుంటారన్నారు. గూడూరు నుంచి అతి దగ్గరగా భారతదేశ ప్రసిద్ధిగాంచిన షార్, తిరుపతి లాంటి ప్రదేశాలతో పాటుగా అతిపెద్ద పారిశ్రామిక సెజ్ కూడా ఇక్కడికి దగ్గర ఉందన్నారు. ఈ క్రమంలో తప్పనిసరిగా వందేభారత్ రైలు ఆపాలని కోరారు. అలాగే గూడూరు రైల్వే స్టేషన్ 4,&5 ప్లాట్ ఫామ్ లలో మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే స్టేషన్ పరిధిలో నిరంతరం ప్రయాణికులు ప్రతిరోజు వేల సంఖ్యలో ఉండటంతో వారికి సౌకర్యార్థంగా ఎటిఎం మిషన్, టీటీడీ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వే స్టేషన్ లోని 4, 5 ప్లాట్ ఫామ్ లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నుంచి షెల్టర్ కు సుమారు 100 మీటర్లు ఉందని, రైలు కోసం వేచి ఉండే సమయంలో ప్రయాణికులు ఎండకి, వానకి షెల్టర్ లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కాబట్టి ఫుట్ ఓవర్ బ్రిడ్జి వరకు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిఆర్ఎం పరిశీలించి త్వరితగతిన ప్రయాణికులకు, ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

బస్టాండ్‌లో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- పాకాల : స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం పాకాల గ్రామపంచాయతీ కమ్మ వీధికి చెందిన వెంకటరమణ (48) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.వెంకటరమణకు చెన్నైకి చెందిన మహిళతో చాలా కాలం క్రితం వివాహం అయింది. భార్యతో గొడవల కారణంగా భార్య , పిల్లలను వదిలి వేరుగా ఉంటూ కూలి పనులకు వెళ్తుండేవాడు. గత కొంతకాలంగా అనారోగ్యం బారిన పడ్డాడు. అనారోగ్యం కారణంగా బస్టాండ్ లో మృతి చెందాడు. ప్రయాణ ికులు దీనిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరు కొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఎస్వీయూలో ఘనంగా చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదికగా చంద్రగిరి ఎమ్మెల్యే, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివ ర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్స్యూమర్ కో-పరేటివ్ స్టోర్స్ చైర్మన్, అసోసియేట్ ప్రొఫెసర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, ట్రేడ్ యూనియన్ ఆల్ యూనివర్సిటీ అధ్యక్షుడు మురళీకృష్ణ రెడ్డి, హాస్టల్ ఎన్.ఎం.ఆర్ అసోసి యేషన్ అధ్యక్షురాలు గౌతమి విచ్చేసి 30 కేజీల కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ రెడ్డి భాస్కర్ రెడ్డిమాట్లాడుతూ ఎస్‌వి యూలో డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతో షంగా ఉందన్నారు. వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తొలి నుంచి వై.ఎస్.ఆర్ కుటుంబానికి సన్నిహితంగా మెలుగుతూ ప్రజలకు సేవ చేస్తున్నారని అని అన్నారు. నిరుపేదల అభివృద్ధికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన స్వంత నిధులతో అనేక ప్రజాహిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, ఇలా ంటిజన్మదినోత్సవాలు ఆయన మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

వైయస్సార్ విగ్రహానికి టిడిపి నాయకుల వినతి పత్రం

విశాలాంధ్ర - వెంకటగిరి : రాష్ట్ర తెలుగు యువత పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ అధ్వర్యంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసా ద్ అధ్యక్షతన రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఏ.అనిమిని రవినా యుడు, తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు కృష్ణ యాద వ్ ముఖ్య అధితులుగా రాష్ట్రములోని యువత కు వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని వెంకటగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి త్రిభువని వరకు నిరసన ర్యాలీ వెళ్లి అక్కడ వై. యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజే శారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు పట్టణ అధ్యక్షులు, రూరల్ మండల అధ్య క్షులు, డక్కిలి మండల అధ్యక్షులు, వెంకటగిరి పట్టణ, రూరల్, బాలా యపల్లి, డక్కిలి మండలాల యువత నాయకులు, పార్లమెంట్ నాయకులు, నాయకులు, యువత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణి స్త్రీలకు భోజనాలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఆసుపత్రిలో ఎల్ఐసీ అధికారి రవికుమార్ దాతృత్వంతో నిరుపేద గర్భిణీలకు ముఖ్య అతిథులు డాక్టర్ షమీనా, డాక్టర్ రాజా చేతులమీదుగా భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ రవికుమార్ కుమార్తె జన్మదినాన్ని పురస్కరిం చుకుని ప్రతినెలా నవంబర్ మాసంలో గత తొమ్మిదేళ్లుగా భోజనాలు అందిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నామన్నారు. జేవివి వారు కోవిడ్ సమయంలో, వర్షాలలో ఆసుపత్రికి చుట్టు ప్రక్క గ్రామాల నుండి వచ్చే గర్భిణీలకు క్రమం తప్పకుండా భోజనాలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. సమాజం కోసం వారు పడుతున్న శ్రమను అభినందిస్తున్నామని జేవివి మార్గంలో అందరూ పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణాచలంలో నందు విద్యాశాఖ సూప రింటెండెంట్ సత్యం, జేవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, రామమోహన్, పురుషోత్తమ రావు, గుర్రం విజయ్ బాబు, సర్పంచ్ జగదీష్, సాయి, గోపి, ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

---- అస్త్ర నారాయణాద్రి ఆసుపత్రిలో ----

9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ అనేది కారుణ్య మరియు అత్యాధునిక వైద్య సేవలను అందించడానికి అంకితమైన ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అని డాక్టర్ స్వప్న తెలిపారు. తిరుపతిలోని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో 9ఫెర్టిలిటీ సెంటర్ను గ్రాండ్ గా గురువారం ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా ఈ కొత్త సౌకర్యం మాతృత్వం వైపు వారి ప్రయాణంలో సహాయం కోరుతున్న వ్యక్తులు మరియు జంటలకు ఆశ మరియు మద్దతునిచ్చే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కొత్త సౌకర్యం మాతృత్వవైపు వారి ప్రయాణంలో సహాయం కోరుతున్న వ్యక్తులు మరియు జంటలకు ఆశ మరియు మద్దతునిచ్చే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరు జంటలలో ఒక జంట సంతానలేమిటో బాధపడుతున్నారన్నారు. స్త్రీలు, ఎవరిలో అది సంతానలేమికి కారణం అవ్వచ్చన్నార. మా సంతాన ఉత్పత్తి కేంద్రం ప్రపంచస్థాయి సంతానోత్పత్తి చికిత్సను అందించడానికి మరియు సంరక్షణను వ్యక్తిగతి పాటించడానికి మా నిబంధతను సూచిస్తున్నామన్నారు. ఐయూఐ, ఐవిఎఫ్,ఐసిఎస్ఐ, ఈజీజీ , స్పెర్మ్ డోనర్, సర్రోగసీ సేవలను అందిస్తున్నామన్నారు. మెరుగైన సక్సెస్ రేట్ కోసం ఆధునితన పరిక రాలతో ఉన్నతమైన సేవలను అందించడానికి మా కేంద్రంలో సం తాన ఉత్పత్తి నిపుణులు మరియు ఎంబ్రియాలజిస్టుల బృందం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అస్త్ర నారాయణాద్రి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి, తిరుపతి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ శ్రీహరి, డాక్టర్ టి. భారతి, డాక్టర్ సునీత, డాక్టర్ పార్థసారథి రెడ్డి, డాక్టర్ ప్రమీల దేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ఎస్ వి ప్రసాద్, డాక్టర్ స్వప్న శ్రీనాథ్, డాక్టర్ సునీత సాదు పాల్గొన్నారు.

అభిమాననేతకు ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు

- శుభాకాంక్షలు తెలిపిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు
- విద్యా సామాగ్రితో ఎమ్మెల్యే చెవిరెడ్డికి సత్కారం





విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి ప్రజల అభిమాన నాయకుడు, జన హృదయ నేత, ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆయన స్వగ్రామం తుమ్మలగుంట వేలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, అధికారుల రాకతో కిక్కిరిసింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, అభిమానులు, కుటుంబ సభ్యుల నడుమ ఎమ్మెల్యే చెవిరెడ్డి భారీ కేక్ కట్ చేశారు. గజ మాలలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆయా కాలనీల వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, మహిళా, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, దళిత సం ఘాల నేతలు సన్మానించారు. పుష్ప గుచ్ఛం, శాలువలకు బదులుగా పూల మొక్కలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కూల్ బ్యాగులను అందించారు. చెవిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు చెవిరెడ్డి నివాస ప్రాంగణం జన సందడిగా మారింది. కాగా తన పుట్టిన రోజును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, అభిమానులు శ్రేయోభిలాషులు అందరికీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం, స్వీట్లు పంపిణీ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదినం సందర్భంగా పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర మంత్రులు చెవిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెబు తూ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ వ్యాప్త ంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన వేడుకలు..చంద్రగిరి నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద 25 కేజీల కేక్ కట్ చేయగా పాకాలలో 50 కేజీల కేక్ కట్ చేశారు. అలాగే రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు,ఎర్రావారి పాళెం మండ లాల్లో అన్నదానం , పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు చేశారు.అన్ని మండలాల్లోని పార్టీ నేతలు,డివిజన్ పార్టీ అధ్యక్షులు, చెవిరెడ్డి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు .అనంతరం స్థానిక నాయకులు ఎమ్మె ల్యే చెవిరెడ్డి నివాసానికి చేరు కొని శుభాకాంక్షలు తెలిపారు. విద్యా సామాగ్రితో ఎమ్మెల్యేకు సత్కా రం ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదినం సంద ర్భంగా శుభాకాంక్షలు తెలిపేం దుకు వచ్చిన వారంతా పుష్ప గుచ్చా లు, శాలువలకు బదు లుగా పేద విద్యార్థుల చదువులకు ఉపయో గపడే విద్యా సామాగ్రిని తీసుకు వచ్చి అందించారు. వినూత్నమైన పద్ధతిలో విద్యా సామాగ్రితో ఎమ్మె ల్యేచెవిరెడ్డినిఘనంగా సత్కరించటం పట్ల సర్వత్రాహర్షం వ్యక్తమౌతోంది.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

జగనన్న గెలుపు కోసం కృషిచేద్దాం

- పార్టీ అధ్యక్షుడు విద్యానాథరెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు ఆరణి విద్యానాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆలత్తూరు పంచాయతీలో గురువారం ఆంధ్రాకు ఎందుకు జగన్ కావాలి కార్యక్రమం ఎంపీడీవో డి నరసింహారావు నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల వివరాలను డిస్ప్లే ద్వారా గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం తహసిల్దార్ భార్గవి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయం ఉద్యోగ స్తులు , అధికారులు వాలంటీర్లు సంక్షేమ పథకాలను మరింత చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, వై ఎస్ ఎంపిపి ముని కృష్ణారెడ్డి, హరి ప్రసాద్, బాల శేఖర్, సోషల్ మీడియా ప్రసాద్ పాల్, ఎంపీటీసీ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శివ ,కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అపరాధ రుసుము చెల్లించాల్సిందే

- కార్యదర్శి ఇందిరమ్మ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని దుకాణ నిర్వాహక యాజమాన్యం విచ్చలవిడిగా చెత్తాచెదారం కాళంగి కుడి కాలువలు వేసిన వారికి అపరాధ రుసుము చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ హెచ్చరిక జారీ చేశారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక పారిశుధ్య పనులు పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ లోని కాళంగి కుడి కాలువ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో చెత్త చెదారం కూరుకుపోవడంతో జెసిబి యంత్రం ద్వారా పారిశుధ్యం పనులు చేపట్టారు. పంచాయతీ పరిధిలో సిమెంట్ రోడ్లపై పరిసరాలతో పాటు మొత్తం గ్రామంలో నీళ్లు నిల్వకుండా చేయడం, దోమల నివారణకు తాగునీటి ట్యాంకులను పరిశుభ్రం చేయడం వంటి పనులు చేపట్టారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాట్లా డుతూ,గ్రామాల్లో పారిశుధ్య కార్యక్ర మాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రజలు ఇండ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటూ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలి. ఎక్కడ గుంటలు ఉన్నా, నీళ్లు నిలిచినా సమాచారం ఇస్తే పరిష్కరిస్తాం. చేస్తామన్నారు వానకాలం నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా దోమలు, బ్యాక్టీరియా, క్రిమి కీటకాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. సర్పంచ్ బూదూరు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కెఎం రాజా చొరవుతో పనులు చేపట్టారు.

ఎస్.వి.యు ఉపకులపతిని రీ కాల్ చేయాలి

విశాలాంధ్ర - తిరుపతి: విశ్వవిద్యాలయ భూములు దారా దత్తం .ప్రకటనలు లేకనే యన్ఎం ఆర్ ల నియామకాలు.ఏ ప్లస్ నుండి ఏ గ్రేడ్ కుదింపులిఒకే వర్గానికి అన్ని ఉద్యోగాలు14 శాఖల విలీనంతో డాక్టరేట్ల నోట్లో మట్టి ఈయన వచ్చినప్పటినుండి అన్ని వివాదాస్పందమే ఉద్యమాలకు నడుం బిగించిన విద్యార్థి సంఘాలు. ఆంధ్ర నాడు ఎస్వియు నవంబర్ 9, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉపకులపతిని వెంటనే రీకాల్ చేయాలని వర్సిటీలోని అన్నమయ్య భవనం నందు నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ, విద్యార్థి సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మూడు రోజులు మరువకముందే కంచి మఠానికి వర్సిటీ సర్వేనెంబర్ నందు 588లో 13.53 ఎకరాలు కట్టబెట్టడానికి ఉత్తర్వులు 30/10/23 తేదీన గుట్టు చప్పుడు కాకుండా ఉత్తర్వులు ఇచ్చారని తెలియజేశారు. విశ్వవిద్యాలయం స్థలం ఇవ్వడానికి పాలకమండలి, విద్యార్థి సంఘాలు, బోధన, బోధ నేతర సిబ్బంది అభిప్రాయం తెలుసుకోకనే వారు అడిగిందే తడువుగా కట్టబెట్టారని వాపోయారు. వర్సిటీని పీఠాధిపతులకు, విశ్రాంతి గృహాలకు, షాపింగ్ కాంప్లెక్సుకు, కట్టబెట్టనున్నారని తీవ్రంగా దుయ్య పట్టారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన ఎన్.ఎం.ఆర్‌ల నియామకాల్లో రిజర్వేషన్లు తుంగలో తొక్కి ఎటువంటి ప్రకటనలు లేకనే ఉద్యో గాలు ఒకే సామాజిక వర్గానికి కేటాయించారని ఇతర వర్గాలకు నోట్లో మట్టి కొట్టారని ఆక్షేపి ంచారు.తన చేతకాని తనంతో ఏ ప్లస్ గ్రేడ్ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాన్ని ఏ గ్రేడ్‌కు దిగజార్చారని విద్యార్థులు, పరిశోధకులపరువు తీశారు. రాజారెడ్డి ఉపకులపతి అయిన తర్వాత ఇతర కులాల ఆచార్యులను వేధించి వారికి బోధన తర్వాత సేద తీరడానికి గది కూడా ఇవ్వకపోవడం అత్యంతశోచనీయమన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఏ విశ్వవిద్యాలయంలో లేని విధంగా 14 డిపార్ట్మెంట్లు విలీనం చేసి ఆయా శాఖల పరిశోధకులు డాక్టరేట్లుచేసిన వారికి నోట్లో మట్టి కొట్టారని విద్యార్థి సంఘాలు నిప్పులు చెరిగాయి . ఈయన విశ్వవిద్యాలయం ఉపకులపతి పదవి చేపట్టిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు అన్ని వివాదాస్పందమని విద్యార్థి సంఘ నాయకులు వ్యాఖ్యానించారు. ఇదే విధంగా ఉంటే ఉపేక్షించమని ఉద్యమాలకు నడుము కట్టి ఉపకులపతి రాజారెడ్డిని రీకాల్ చేసే వరకు పోరాడుతామన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సుధాకర్ మాదిగ, గిరి,మించలప్రదీప్,యుగంధర్ ప్రభు, వివిధ శాఖల విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రి తలసాని గెలుపు కోసం యువసేన పూజలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తలసాని యువ సేన రాష్ట్ర అధ్యక్షులు ఏ.యువరాజు అధ్వర్యంలో గురువారం అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు నిర్వహించి 1001 కొబ్బరికాయలు సమర్పించారు. ఈ సందర్భంగా యువరాజ్ మీడి యాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌అన్నారు. త్వరలో జరగనున్న తెలంగాణ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో మంత్రి తలసాని విజయం సాధిస్తే తిరుమల వెంకన్న పాదాల చెంత అలిపిరి స్వామి వారి పాదాల వద్ద తలసాని యువసేన ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించి పదివేల కొబ్బరికాయలు సమర్పిస్తామని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసాని యువసేన నాయకులు మునస్వామి, ప్రిన్స్ బాబు, బృంద రాజేష్, గోపి, మురళి, విజయ్ కుమార్ యాదవ్, లక్ష్మీపతి యాదవ్, హరి రాయల్, గంగిరెడ్డి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి 52వ జన్మదినోత్సవాన్ని పాకాల మండలంలో వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం చెవిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తుడా చైర్మన్ చెవి రెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా 52 కిలోల బారీ కేకు ఏర్పాటు చేశారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు , కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి పంచిపెట్టారు. ప్రజలకు అల్పాహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నే మళ్ళీ రావాలి: వెందోటి కార్తీక్ రెడ్డి



విశాలాంధ్ర - బాలాయపల్లి : 2024 లో మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని మండల వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. మండలంలో అలిమిలి సచివాలయం లో జగనన్నే ఎందుకు రావాలంటే కార్యక్రమం ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు కాలంలో కరోనా వచ్చిన సంక్షేమ పథకాలు ఆపకుండా కొనసాగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అలిమిలి సచివాలయం పరిధిలో 33పథకాలు కు గాను పదమూడు కోట్లు రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం కు పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో సారి ఆయన ను ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ప్రమీల రాణి మండల సచివాలయం కన్వీనర్ బంగారు ప్రసాద్, ఎంపీటీసీ సుప్రజ, నాయకులు బాబు రెడ్డి, వెంకటరమణ రెడ్డి, శంకర్ నాయుడు,సర్వేపల్లి సురేష్ వైస్సార్ కేపీ ఏపీఎం శ్రీనివాసులు, సీసీ ఇందిర, ఏపీవో మృత్యుంజయ,తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు పురపాలక సంఘము

టెండరు నోటీసు నెం.19/ఇ1/2023-24 తేది:09-11-2023

ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు నెం.19/ఇ1/2023-24

పుత్తూరు పురపాలక సంఘము నందు పురపాలక సంఘ సాధారణ నిధులు నుండి 13 పనులకు గాను (నిట్ నెం.22,23,30,32,65,66/2023-24(2nd Call),64/2023-24(3rd Call) to 67to72/2023-24) రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను.

http://tender.apeprocurment.gov.in

ఆర్.ఓ.సి.నెం.459/ఇ1/2023,తేది: 09-11-2023

కమిషనరు, పుత్తూరు పురపాలక సంఘం.